- పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5గంటల పోలింగ్
- నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 6,37,839
- మొత్తం పోలింగ్ కేంద్రాలు 584
- సామగ్రితో కేంద్రాలకు తరలిన సిబ్బంది
- కేంద్రాల వద్ద భారీగా పోలీసు బందోబస్తు
- 144 సెక్షన్ అమలు, ధిక్కరిస్తే కఠిన చర్యలు..



పోలింగ్ సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు బస్సులో ఎక్కుతున్న ఎన్నికల సిబ్బంది

# ఓటేద్దాం..రండి..



దమ్మాయిగూడ 260వ పోలింగ్ కేంద్రాన్ని మోడల్‌పోలింగ్ కేంద్రంగా తీర్చిద్దిన దృశ్యం

మేడ్చల్, నవంబరు 29 : ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. కీసర మండలం బోగారంలోని హోలీమేరీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం పంపిణీ కేంద్రం నుంచి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, మున్సిపాలిటీల్లోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను వాహనాల్లో తరలించారు.

ఈవీఎంలతో సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.


డీఆర్‌సీ సెంటర్ నుంచి పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు వెళుతున్న సిబ్బంది

## 6.38 లక్షల మంది ఓటర్లు

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం రాష్ట్రంలో అతి పెద్ద నియోజకవర్గాల్లో ఒకటి కాగా, మేడ్చల్ జిల్లాలో కుత్బుల్లాపూర్ తర్వాత రెండో అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గం. నియోజకవర్గంలో 6 లక్షల 37వేల 838 ఓటర్లు ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 3,28,222 మంది ఉండగా మహిళా ఓటర్లు 3,09,568 మంది ఓటర్లు ఉన్నారు. సర్వీసు ఓటర్లు 156 మంది, హిజ్రాలు 48 మంది ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 580 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## ఎన్నికల నిర్వహణలో కొత్త పుంతలు

- ఓటింగ్ శాతం పెంచే దిశగా అధికారుల చర్యలు
- మహిళా, దివ్యాంగులు, యూత్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు


దమ్మాయిగూడ ఏర్పాటు చేసిన మోడల్‌పోలింగ్ కేంద్రంగా లోపల గది

మేడ్చల్/ మేడ్చల్ కలెక్టరేట్, నవంబరు 29: ఈ సారి ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో పలు మార్పులను తీసుకువచ్చింది. మహిళా, దివ్యాంగులు, యూత్ పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. నియోజకవర్గ పరిధిలో ఐదు(49, 125, 350, 360, 459) మహిళా పోలింగ్ కేంద్రాలు, దివ్యాంగులకు ఒక పోలింగ్(560) కేంద్రం, యూత్‌కు ఒక పోలింగ్(222) కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. మోడల్ పోలింగ్ కేంద్రాలను ఐదు(67, 137, 260, 296, 435) ఏర్పాటు చేసింది.

### ఆకర్శనీయంగా మోడల్ పోలింగ్ కేంద్రం

ఓటింగ్ శాతం పెంచడంలో భాగంగా ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కేంద్రంలో ప్రత్యేక అవసరాలను కలిగిన సిబ్బంది ఎన్నికల విధులను నిర్వహిస్తారు. కేంద్రానికి వచ్చే వారికి స్వాగతం పలుకుతూ ఆకర్శనీయంగా స్వాగతం తోరణం ఏర్పాటు చేశారు. కేంద్రంలో ప్రవేశించిన తర్వాత వేచి ఉండే, ఎన్నికల నిర్వహణ గదిని ఆకర్శనీయంగా రంగుల రంగుల బెలూన్‌లతో తీర్చిదిద్దారు. కేంద్రానికి వచ్చే వారికి నీరు, కుర్చీలు, ఫ్యాన్ తదితర సౌకర్యాల కల్పించారు.


మేడ్చల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న సీఐ నర్సింహా రెడ్డి

### వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల వివరాలు

| ప్రాంతం | పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం |
|---|---|---|---|---|
| మేడ్చల్ మండలం | 16,624 | 16,105 | 0 | 32,729 |
| గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ | 10,263 | 8781 | 1 | 19,045 |
| మేడ్చల్ మున్సిపాలిటీ | 22,668 | 20,204 | 3 | 42,875 |
| శామీర్‌పేట మండలం | 15,866 | 15,145 | 3 | 31,014 |
| తూంకుంట మున్సిపాలిటీ | 11,672 | 10,755 | 3 | 22,430 |
| మూడుచింతపల్లి | 10,282 | 9955 | 1 | 20,238 |
| కీసర మండలం | 14,053 | 13,701 | 3 | 27757 |
| నాగారం మున్సిపాలిటీ | 26,628 | 24,057 | 2 | 50,687 |
| దమ్మాయిగూడ మున్సిపాలిటీ | 22,528 | 21,293 | 4 | 43,825 |
| పోచారం మున్సిపాలిటీ | 15,156 | 14,244 | 6 | 29,406 |
| ఘట్‌కేసర్ మున్సిపాలిటీ | 15,131 | 14,838 | 1 | 29,970 |
| ఘట్‌కేసర్ మండలం | 20,474 | 19,790 | 3 | 40,627 |
| మేడిపల్లి మండలం | 19,750 | 18,532 | 0 | 38,282 |
| బోడుప్పల్ కార్పొరేషన్ | 37,543 | 35,392 | 3 | 72,938 |
| పీర్జాదిగూడ కార్పొరేషన్ | 28,133 | 26,124 | 5 | 54,262 |
| కాప్రా | 11,953 | 11,425 | 3 | 23,381 |
| జవహర్‌నగర్ | 29,501 | 29,225 | 7 | 58,733 |
| మొత్తం | 3,28,225 | 3,09,566 | 48 | 6,37,839 |


జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ సీతారాం


పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు బస్సులో వెళ్తున్న ఎన్నికల సిబ్బంది



మేడ్చల్‌లోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది